క్లుప్తంగా

ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం

ఐజేయూ జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాళ్‌చారి



సీడీ ఆవిష్కరిస్తున్న చారి తదితరులు

రామాయంపేట(మెదక్): ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధమని వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టీయూడబ్ల్యూ – ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాళ్‌చారి పేర్కొన్నారు. మండలంలోని రాయిలాపూర్‌కు చెందిన విశ్వేశ్వర్‌రావు రచించి స్వరకల్పన చేసిన ఓటరు చైతన్యానికి సంబంధించి పాటల క్యాసెట్‌ను శుక్రవారం ప్రారంభించారు. రామాయంపేటలోఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే మనం మంచి నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ విధిగా వినియోగించుకోవాలన్నారు. ప్రముఖ గాయని శర్వాణి, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు యాదగిరి, వంగరి కైలాసం తిరుపతి, శ్రీకాంత్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన: డీపీఎం మోహన్



మాట్లాడుతున్న ఐకేపీ డీపీఎం మోహన్

సాక్షి ఎఫెక్ట్..

అల్లాదుర్గం(మెదక్): ధాన్యం కొనుగోలు ఎప్పుడో అనే శీర్షికతో శుక్రవారం 'సాక్షి' దినపత్రికలో వార్త ప్రచురితమైంది. ఈ వార్తకు ఐకేపీ డీపీఎం మోహన్ స్పందించారు. కయిదంపల్లి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. హమాలీల కొరతతో కొనుగోలు చేయడం లేదని ఆయన చెప్పారు. స్థానిక కూలీలు సహకరిస్తే రైతుల ధాన్యం వెంటనే కొనుగోలు చేస్తామన్నారు. రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నాగరాజు, ఐకేపీసీసీ పాల్గొన్నారు.

ఓటుహక్కు తప్పక వినియోగించుకోవాలి

శివ్వంపేట(నర్సాపూర్): ఓటర్లందరు విధిగా వారి ఓటుహక్కు వినియోగించుకోవాలని దొంతి వాసి, ప్రముఖ వైద్యుడు సుబ్రహ్మణ్యం శుక్రవారం అన్నాడు. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ రోజున ఓటు ఉన్నవారందరు తప్పకుండా వారి ఓటు హక్కుని వినియోగించుకోవాలని సూచించారు. ఓటుహక్కు వజ్రాయుధంగా భావించి వారికి నచ్చిన వారికి ఓటువేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఉందన్నారు.

పశుగ్రాసం అందజేత



పశుగ్రాసం అందిస్తున్న దాత

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని దొంతిలోని వేణుగోపాలస్వామి గోశాలకు దాత శుక్రవారం ఎండు పశుగ్రాసం అందజేశాడు. శివ్వంపేటకు చెందిన వంజరి శ్రవణ్ 100 మోపుల పశుగ్రాసం ను గోశాల నిర్వాహకులకు అందజేశారు. గోశాలకు పశుగ్రాసం కొరత ఉందని మరికొందరు దాతలు ముందుకొచ్చి సాయం చేయాలని కోరారు.

నిరుద్యోగిని ఎంపీగా గెలిపించండి: రమేశ్



కాళ్లకల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న రమేశ్

మనోహరాబాద్(తూప్రాన్): నిరుద్యోగినైనా తనను ఎంపీగా గెలిపించాలని మెదక్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి గా నిలబడిన ఊట్ల రమేశ్ ఓటర్లను కోరారు. శుక్రవారం మనోహరాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాన్యులను పట్టించుకునే నాథులు కరువయ్యారని, డిగ్రీలు చేసిన వారికి ఉద్యోగాలు కరువయ్యాయన్నారు. యువత నిరుద్యోగిగా మారడానికి ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణమన్నారు. తనకు వచ్చిన ఆపిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

అకాల వర్షం.. తడిసిన ధాన్యం





చిన్నశంకరంపేటలో వర్షంతో తడిసిన ధాన్యం

చిన్నశంకరంపేట(మెదక్): అకాల వర్షం రైతన్నల పాలిట శాపంగా మారింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షంతో తడిసిముద్దయింది. రైతులు ధాన్యం రాశులను ఒక దగ్గరకు చేరుస్తున్న సమయంలో వర్షం పడటంతో ధాన్యం వరదకు కొట్టుకుపోయి నష్టం కలిగించింది. శుక్రవారం మండల కేంద్రంలో కురిసిన భారీ వర్షంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయింది. కళ్లముందే వరదలో ధాన్యం కొట్టుకుపోతుంటే తడుస్తేనే ధాన్యాన్ని కుప్పలుగా చేసి టార్పలిన్లు కప్పారు. అప్పటికీ వర్షంతో ధాన్యం తడిసి ముద్దయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం నిర్వాహకుల నిర్లక్ష్యంతో ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. కంటా చేసి ఉంటే ధాన్యం తడిసేది కాదన్నారు. లారీలు వస్తలేవనే సాకుతో ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కంటా చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి, న్యాయం చేయాలని రైతులు కోరారు.

బసవేశ్వరుడికి ప్రత్యేక పూజలు



నర్సాపూర్: బసవేశ్వరుడి విగ్రహానికి పూజలు చేస్తున్న లింగాయత్ సంఘం సభ్యులు



టేక్మాల్‌లో విగ్రహానికి పూజలు చేస్తున్న నాయకులు, గ్రామస్తులు

నర్సాపూర్: మహాత్మ బసవేశ్వర మహారాజ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం పూజలు చేశారు. పట్టణంలోని వీరశైవ లింగాయత్ ప్రతినిధి వీరప్ప గురూజీ ఆధ్వర్యంలో మహాత్మ బసవేశ్వర మహారాజ్ విగ్రహం వద్ద పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సురేశ్, రాజేందర్, బుచ్చేష్ యాదవ్‌లతో పాటు లింగాయత్ సమాజం సభ్యులు బసప్ప, నాగరాజు, సంగమేశ్వర్, వినోద్, నాగస్వామి, శివకుమార్, బసవరాజ్ పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): మండల కేంద్రంలో బసవేశ్వరుడి జయంతి ఘనంగా నిర్వహించారు. టేక్మాల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న బసవేశ్వరుడి విగ్రహానికి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను గురించి కొనియాడారు. మాజీ సర్పంచ్‌లు వరలక్ష్మి, సుప్రజా, మహిళా నాయకురాలు మల్లిక, నాయకులు విశ్వం, నవీన్, రాజు, సిద్ధిరాములు, పవన్, దుర్గాప్రసాద్, అశోక్ ఉన్నారు.



రేగోడ్‌లో..



అల్లాదుర్గంలో..

నరేంద్రమోదీతోనే అభివృద్ధి సాధ్యం

పెద్దశంకరంపేట(మెదక్): దేశం అభివృద్ధి చెందాలంటే ప్రధానమంత్రి నరేంద్రమోదీతోనే సాధ్యమవుతుందని బీజేపీ మండలాధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శివాయపల్లి మాజీ ఉపసర్పంచ్ కె.అంజయ్యతో పాటు పలువురు యువకులు బీజేపీలో చేరారు. అనంతరం విఠల్ మాట్లాడుతూ.. కేంద్ర పథకాలపై ప్రజలకు వివరించి బీజేపీకే ఓటేసి గెలిపించేలా కార్యకర్తలు కృషి చేయాలని వారికి సూచించారు. జహీరాబాద్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీబీ.పాటిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సూర్యప్రకాష్, అశోక్, సుభాష్, దామోదర్, ఉప్పరి సాయిలు, శ్రావణ్, శ్రీహరి తదితరులున్నారు.



శివాయపల్లిలో బీజేపీలో చేరుతున్న యువకులు

పోలీసుల ఫ్లాగ్ మార్చ్



వెల్దుర్తిలో ఫ్లాగ్ మార్చ్ చేస్తున్న పోలీసులు

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని మెల్లూర్, హస్తాల్‌పూర్ గ్రామాల్లో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. తూప్రాన్ సీఐ కృష్ణ, ఎస్‌ఐ నవత సిబ్బందితో వర్షం సైతం లెక్క చేయకుండా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఫ్లాగ్ మార్చ్ చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ సిబ్బంది సిద్ధంగా ఉందని ప్రజలందరూ సహకరించాలని సీఐ కృష్ణ అన్నారు.

రఘునందన్‌రావును గెలిపించాలి: రాజేందర్



ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వసురాం తండాలో శుక్రవారం బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావును గెలిపించాలని కోరుతూ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్, మండలాధ్యక్షుడు రాకేష్, బీజేపీ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు అశోక్ ప్రచారం నిర్వహించారు. దీంతో పాటు మండలంలోని రాయిలాపూర్, రాజిపేట తదితర గ్రామాల్లో బీజేపీ నాయకులు ప్రచారం చేశారు.

సురేష్ షెట్కార్‌ను గెలిపించాలి

నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా సురేష్ షెట్కార్‌ను గెలిపించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల్లో సురేష్ షెట్కార్‌కు మద్దతుగా రాష్ట్ర యూత్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మాటలు నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మధు, సీనియర్ నాయకులు సురేందర్‌రెడ్డి, విగ్రాం శ్రీనివాస్‌గౌడ్, నారాగౌడ్, రాజేందర్‌గౌడ్, ఆర్ఎస్.సంతోష్, జనార్ధన్, జైహింద్‌రెడ్డి, సంగమేశ్వర్, సత్యనారాయణ, వేణుగోపాల్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

గ్రామ గ్రామాన సంస్కృత వ్యాప్తి



గ్రంథాలను బహూకరిస్తున్న లక్ష్మణాచార్యులు

చేగుంట(తూప్రాన్): గ్రామ గ్రామాన సంస్కృత వ్యాప్తి జరగాలని సంస్కృత భారతి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిల్కమర్రి లక్ష్మణాచార్యులు అన్నారు. మండలంలోని పోతాన్‌పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సంస్కృత భాష సేవాసదనం ద్వితీయ వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లక్ష్మణాచార్యులు మాట్లాడుతూ.. ప్రతీ గ్రామంలో విద్యార్థి దశ నుంచి సంస్కృత భాషను నేర్చుకోవాలని తెలిపారు. పోతాన్‌పల్లి గ్రామంలో సంస్కృత భాష అభ్యసనం కోసం నర్సింహమూర్తి శర్మ సంస్కృత పాఠశాల ఏర్పాటు చేసిన కృషిని కొనియాడారు. అనంతరం గ్రామంలోని సంస్కృత పాఠశాల నిర్వహణ కోసం లక్ష్మణచార్యులు సంస్కృత గ్రంథాలను అందించారు. కార్యక్రమంలో కామేశ్వరశర్మ, మధుశ్రీశర్మ, రాజేంద్ర, సముద్రాల శ్రీనివాసచార్య, కమాండర్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు జగన్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, నాయకులు సిద్ధిరాంరెడ్డి, భూమలింగం, గోవింద్, పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో బీవీఆర్ఐటీ విద్యార్థులు



బహుమతులు అందుకుంటున్న బీవీ రాజు కాలేజీ విద్యార్థులు

నర్సాపూర్: జాతీయ స్థాయి సాంకేతిక పోటీలో తమ కాలేజీ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని బీవీ రాజు ఇంజనీరింగు కాలేజీ ప్రిన్సిపాల్ సంజయ్‌దూబె శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బెంగుళూరులో ఎల్ అండ్ టెక్నాలజీ సర్వీసెస్ ఇంజనీరింగు హ్యాకథాన్ టెక్నాజియం 2024 పోటీలు జరిగాయన్నారు. తమ కాలేజీకి చెందిన ఈసీఈ, సివిల్ ఇంజనీరింగు బ్రాంచ్‌ల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారని వివరించారు.ఈ పోటీల్లో రూ.పది లక్షల నగదు బహుమతి, ప్రాజెక్టు ప్రత్యేక జ్యూరీ బహుమతిని అందుకున్నారన్నారు. భారతదేశ క్షిపణి మహిళగా పేరుపొందిన డాక్టర్ టెస్సీ థామస్, ఎల్అండ్‌టీ టెక్నాలజీ సర్వీసెస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అభిషేక్ సిన్హాల నుంచి గురువారం బహుమతులు అందుకున్నారన్నారు.

పోటాపోటీగా పార్టీల ప్రచారం



మసీదు బయట ప్రచారం చేసేందుకు నిలబడిన ఎమ్మెల్యే సునీతారెడ్డి, మదన్‌రెడ్డి

నర్సాపూర్: నర్సాపూర్‌కు చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు శుక్రవారం పోటాపోటీగా ప్రచారం చేశారు. శుక్రవారం బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు మసీదుల బయట ప్రచారం చేశారు. ఎమ్మెల్యే సునీతారెడ్డి తన అనుచరులు మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, ఇతర నాయకులతో ఎన్నికల ప్రచారం చేసేందుకు పట్టణంలో మదీనా మసీదుకు వచ్చారు. కాగా కాంగ్రెస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్‌లు తమ నాయకులతో కలిసి అక్కడికే వచ్చారు. ముస్లింలు మసీదు బయట దారికి ఇరువైపుల రెండు పార్టీల నాయకులు నిలబడి నమూనా బ్యాలెట్ పేపర్లు చూపెడుతూ ప్రచారం చేశారు.

బీడీ కంపెనీలపై చర్యలు తీసుకోండి

చిన్నశంకరంపేట(మెదక్): బీడీ కార్మికులకు పీఎఫ్ కల్పించకపోవడంతో వేతనంలో కోత పెడుతున్న సాయిబాబా, ఉత్తమ్ బీడీ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీడీకామ్‌గార్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్ప లక్ష్మణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం నార్సింగి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. బీడీ కార్మికులకు తక్కువ వేతనాలు ఇవ్వడమే కాకుండా వారికి పీఎఫ్ సౌకర్యం కల్పించకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ విషయంపై లేబర్ కమిషనర్, కలెక్టర్‌లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. లేబర్ కమిషనర్ స్పందించి, అక్రమంగా కార్మికులకు అన్యాయం చేస్తున్న బీడీ కంపెనీలపై చర్యలు చేపట్టి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.

కాంగ్రెస్ మోసాలను నమ్మొద్దు: పద్మారెడ్డి



నిజాంపేటలో ప్రచారం నిర్వహిస్తున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి



మనోహరాబాద్(తూప్రాన్): గౌతోజీగూడెంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత

నిజాంపేట(మెదక్): కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని పలు వార్డుల్లో ఆమె పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణను దేశంలో అభివృద్ధిని మొదటి స్థానంలో ఉంచిన వ్యక్తి మాజీ సీఎం కేసీఆర్ అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు అమలు చేయాలంటే పది సంవత్సరాల బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన పథకాలు అమలు కావన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి, అసత్య ప్రచారాలు చేసి గెలిచాలన్నారు. నెల రోజుల్లో రుణమాఫీ చేస్తామని చెప్పి నేటికి చేయాలేదని, మహిళలకు, వృద్ధులకు పింఛన్లను ఇవ్వలేదని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ..

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, వెంట్రామ్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేశారు. ఓటర్లకు నమూనా ఓటింగ్ మిషన్ చూపిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమలలో సొసైటీ వైస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, చిట్కుల్ మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, నాయకులు సుధాకర్, నర్సింహరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రామిరెడ్డిని గెలిపించాలి

కౌడిపల్లి(నర్సాపూర్): పీవీఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి, నిరుపేద విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామన్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు మహిపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల మహ్మద్‌నగర్, కొత్త చెరువుతండాలో ఉపాధిహామీ పనుల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి శ్రీనివాస్‌రావ్, మాజీ సర్పంచ్ పద్మదూద్య, నాయకులు అమర్‌సింగ్, దూద్యనాయక్, సంధ్యనాయక్, భూపాల్‌రెడ్డి, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే పేదలకు సంక్షేమం

మనోహరాబాద్(తూప్రాన్): బీఆర్ఎస్ పాలనలోనే పేదలకు సంక్షేమ పథకాలు అందాయని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత అన్నారు. శుక్రవారం మండలంలోని గౌతోజీగూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం ఉపాధిహామీ కూలీలు పని చేసే చోటుకు వెళ్లి వారిని ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం మహేశ్, నాయకులు రేణకుమార్, వెంకటేశ్వర్లు, ఆనంద్, నర్సింలు తదితరులున్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థికే ఓటు

పెద్దశంకరంపేట(మెదక్): జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనీల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో కారు గుర్తుకే ఓటేసి గెలిపించాలని ఎంపీపీ శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని బుజ్రాన్‌పల్లి గ్రామంలో ఉపాధిహామీ కూలీలకు, ప్రజలకు కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు సురేష్‌గౌడ్, విఠల్, మానిక్‌రెడ్డి, హరి తదితరులు ఉన్నారు.


శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దొంతి గ్రామంలో ఎంపీపీ హరికృష్ణ, మండల కోఆప్షన్ మెంబర్ లాయక్ ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు కుమార్, ముత్యాలు, భిక్షపతి, సత్యనారాయణ, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రం ఉన్నారు.

అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను గెలిపించండి

కౌడిపల్లి(నర్సాపూర్): అభివృద్ధి కోసం మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం కౌడిపల్లిలో ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం గ్రామ పల్లెచెరువువద్ద ఉపాధిహామీ కూలీల వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులందరికీ త్వరలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారంటీలు అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, మాజీ యూత్ అధ్యక్షుడు చంద్రం, కృష్ణాగౌడ్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ చిన్నంరెడ్డి, నాయకులు నర్సింహరెడ్డి, శాఖయ్య, మల్లేశం, దుర్గాగౌడ్, శ్రీనివాస్ గుప్తా, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ కాంగ్రెస్‌లో చేరికలు



రేగోడ్(మెదక్): మండలంలోని జగిర్యాల గ్రామంలో బీఆర్ఎస్ నుంచి మాజీ సర్పంచ్ మోతీరాం, నాయకులు ప్రభులు, సదాశివుడు, సంగప్ప శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారని పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్ తెలిపారు. మంత్రి దామోదర రాజనర్సింహ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.దిగంబర్‌రావు, జగిర్యాల మాజీ సర్పంచ్ నర్సింలు, మాజీ ఉప సర్పంచ్ రాములు తదితరులు ఉన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన దాదాపు 50 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ ఇన్‌చార్జి రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

◆ టీ.మాందాపూర్‌లో..

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని టీ.మాందాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మడూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ యాదగిరి, మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సురేందర్‌నాయక్, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, కృష్ణ, లాలునాయక్, హరినాయక్‌లున్నారు.

◆ బీజేపీలో చేరికలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్న మాజీ సర్పంచ్ గంగాగౌడ్ శుక్రవారం బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్, మండలాధ్యక్షుడు రాకేష్ ఆధ్వర్యంలో



బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ గంగాగౌడ్, నాయకులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీరారెడ్డి, మండలాధ్యక్షుడు రాకేశ్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్, రాజు, బాలింగం, భిక్షపతి, ప్రవీణ్ పాల్గొన్నారు.

◆ గ్రామాల్లో పార్టీల ప్రచారం

కొల్చారం(నర్సాపూర్): మండల వ్యాప్తంగా శుక్రవారం కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తమ మెదక్ ఎంపీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నింటి ప్రచారం నిర్వహించాయి. తమ అభ్యర్థులను గెలిపిస్తే సంక్షేమ పథకాలు అందిస్తామంటూ ఎవరికి వారు తమ పార్టీల మేనిఫెస్టో పత్రాలను, వీవీ ప్యాడ్లను ప్రదర్శిస్తూ ఓట్లను అడిగారు.

◆ తాళం వేసిన ఇంట్లో చోరీ

పాపన్నపేట(మెదక్): తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన సంఘటన పాపన్నపేటలో చోటు చేసుకుంది. ఎస్ఐ నరేష్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రేశబోయిన నాగారాజు హైదరాబాద్‌లో ఉంటున్నాడు. ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు గ్రామంలోని నాగరాజు ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న బీరువాలో నుంచి 30 తులాల వెండి వస్తువులు, 43 అంగుళాల ఎల్ఈడీ టీవీని ఎత్తుకెళ్లారు. శుక్రవారం ఉదయం ఇంటి సమీపంలో ఉన్న వారు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



◆ విధులు సక్రమంగా నిర్వహించాలి

శివ్వంపేట(నర్సాపూర్): ఎన్నికల నిర్వహణ చేసే సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలని తహసీల్దార్ శ్రీనివాస్‌చారి అన్నారు. శుక్రవారం బీఎల్ఓలతో పోలింగ్ నిర్వహణకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ఉన్న 52 పోలింగ్ బూత్‌ల్లో ఓటర్లకు మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ షఫీయొద్దీన్, ఆర్ఐ కిషన్ తదితరులు ఉన్నారు.